అధ్యాపకులారా! విద్యార్థులారా! విద్యాభిమానులారా!

దృశ్యకల్పితమైన యీ జగత్తంతయును ఒక విశ్వవిద్యాలయము. ఇందులో ప్రతి మానవుడు కూడను తినటము, త్రాగటము, మాట్లాడటము, నడవటము యిత్యాది ప్రాథమిక విద్యలను తప్పని సరిగా నేర్చవలసి యున్నది. కనుక ఈ విశ్వవిద్యాలయమునందు ప్రకృతియే మొట్టమొదటి టీచరు. రెండవది మానవుడు పుట్టినప్పుడు పశుప్రాయుడుగా జన్మిస్తున్నాడు. తల్లితండ్రులు దానికి తగినటువంటి శిక్షణనందించి వారియందున్నటువంటి మానవత్వాన్ని అభివృద్ధి పరుస్తున్నారు. తల్లితండ్రులు వారికి అట్టి శిక్షణ అందించకున్న వారు పశుప్రాయులుగానే జీవించి యుండెడివారు. కనుక రెండవ గురువులు తల్లితండ్రులు. ఇతే మానవుని యందున్నటువంటి మానవత్వాన్ని మాత్రమే అభివృద్ధి పరచినంత మాత్రమున చాలదని పవిత్ర ప్రాచీన ఋషులందరు దీన్ని కొన్ని రకములుగా తీర్చి దిద్దే నిమిత్తమై సంస్కారము అనేటువంటి మరొక విద్యను ప్రారంభిస్తూ వచ్చారు. మానవత్వమును అభివృద్ధిగావించటమే కాకుండా తనయందున్నటువంటి పశుత్వాన్ని నిర్మూలన గావించే నిమిత్తమై యీ సంస్కారము ప్రారంభించటమైనది.

ఈ సంస్కారమనగా యేమిటి? ఇది ఒక ప్రత్యేకమైన పరిశ్రమ కాదు. మానవుని యందున్న దురభ్యాసములను దూరము చేసి, సదభ్యాసములను పోషించటమే సంస్కారము. మానవుని యందున్న ప్రవృత్తి తత్త్వమును నివృత్తి మార్గములో ప్రవేశింపచేసే నిమిత్తమై యేర్పడినటువంటిది సంస్కారము. అది యిది అనేటువంటిది యేదీ కాదు. జగత్తునందు సృష్టింపబడినటువంటి ప్రతి పదార్థమునకు సంస్కారము వుంటుంది. ప్రతి పదార్థము కూడను సంస్కరింపబడకుండ మానవుడు అనుభవించుటకు వీలుకాదు. ఒక్క ఉదాహరణము. మానవుడు వడ్లను పండిస్తున్నాడు. కానీ పండించినటువంటి వడ్లను మానవుడు అదే విధముగా భుజించేదానికి గానీ, అనుభవించే దానికి గాని వీలుకాదు. ఆ వడ్లను సంస్కరించటమంటే పైనున్నటువంటి పొట్టును తీసి బియ్యముగా మార్చి తద్వారా ఆ బియ్యమును అనుభవించుటకు వీలౌతుంది. సంస్కారమునకు పూర్వము వడ్లకు వుండినటువంటి విలువ యేమిటి? ఒక బస్తా ఒక నూరు రూపాయలు వుంటూ వుండవచ్చు. కాని దీన్ని సంస్కరించటము చేత ఒక బస్తా బియ్యము ఐదు వందలుగా మారుతుంది. విలువ కూడా పెరుగుతుంది. ఈ సంస్కారము చేత పదార్థము అనుభవయోగ్యము కాకుండా విలువైనదిగా రూపొందుతుంది.

515068902

ప్రత్తిని తీసుకోండి. ఈ ప్రత్తిని అదే విధముగా అనుభవించుటకు వీలుకాదు. దానిని దారముగా మార్చి దారమును వస్త్రముగా మార్చినప్పుడే ఆ వస్త్రమును మానవుడు ధరించటానికి వీలవుతుంది. ప్రత్తికి వుండేటువంటి విలువకు వస్త్రమునకు వుండేటువంటి విలువకు యెంతో వ్యత్యాసము వుంటుంది. విలువైన బంగారమునో, వజ్రములనో మీరు తీసుకోండి. గని నుండి ముతకరూపమున లభించిన బంగారమును అనేక విధములుగా సంస్కరింపచేసి అందున్నటువంటి రాయి, మట్టిని దూరముచేసి దానిని అపరంజిగా మారుస్తూ వుంటాము. అప్పుడే యీ యొక్క బంగారమునకు కూడను విలువ అధికమవుతూ వుంటుంది. ఈ విధముగా జగత్తునందు ఆవిర్భవించినటువంటి ప్రతి పదార్థమును సంస్కారము లేకుండా విలువ పెరగటము లేదు. అనుభవయోగ్యము కాదు. ఇట్టి సామాన్యమైనటువంటి పదార్థములకే యిటువంటి సంస్కారము అత్యవసరమైనప్పుడు అన్నింటికంటె విలువైన మానవునకు సంస్కారము వుండవక్కర లేదా?

ప్రపంచములోగల సమస్త పదార్థములకంటె విలువైనవాడు మానవుడు. Men are more valuable than all the wealth of this world. ఈ ప్రకృతియందు సమస్త పదార్థములకంటె విలువైనవాడు మానవుడు. మానవుడే సమస్త పదార్థములకు విలువ యిచ్చేవాడు. అట్టి మానవునకు యీనాడు మనము విలువ నందించలేక పోతున్నాము. కారణమేమిటి? మానవుడు కేవలము దృశ్యకల్పితమైనటువంటి మనోయింద్రియ ఆకర్షణములకై ప్రాకులాడుతున్నాడుగానీ దివ్యమైనటువంటి ఆత్మతృప్తికై యే మాత్రము ప్రయత్నము చేయటం లేదు. మానవునియందున్నటువంటి శక్తి పరిమితమైనటువంటిది. ఈ పరిమితమైనటువంటి శక్తిని కూడను మనము కొన్ని సదభ్యాసముల చేత పోషించుకోటానికి వీలవుతుంది. అట్లుకాకుండా దేహేంద్రియ సంబంధమైనటువంటి భోగభాగ్యముల నిమిత్తమై మనము మన యొక్కశక్తిని అనేక విధములుగా కోల్పోతున్నాము. మానవునియందున్నటువంటి సమస్త శక్తిని కోల్పోవుటకు మూలకారణము యింద్రియములే. ఇంద్రియ నిగ్రహము లేక పోవటము చేతనే మానవుడు అతి త్వరగా వృద్ధుడౌతున్నాడు.

ప్రపంచములో మానవుడు దేనిని సాధించవలెనన్నను యీ మూడు అత్యవసరమైనవి. ఇంద్రియములను అదుపులో వుంచుకోవాలి. మనస్సును నిగ్రహించుకోవాలి. దేహాన్ని ఆరోగ్యముగా వుంచుకోవాలి. ఈ మూడు కూడను సరియైన స్థితియందుండినప్పుడే యీనాటి మానవుడు యే చిన్నకార్యమును సాధించలేక పోతున్నాడంటే యీ మూడింటియందున్న బలహీనతయే మూలకారణము. దీనికి ప్రాచీన సంస్కృతిని పురస్కరించుకొని ధర్మం అత్యవసరము. 'యథో అభ్యుదయ నిశ్రేయస్ సిద్ధిః సాధర్మః' అనింది వేదము. అనగా యీ జగత్తులోపల యిహమునందును పరమునందును దుఃఖనివృత్తిని ఆనందప్రాప్తిని యేది అందించుచున్నదో అదే ధర్మము అన్నారు. ఈ ధర్మమంటే యేమిటి సులభముగా తెలుసుకోటానికి ఒక చిన్న ఆదర్శము. The Proper study of mankind is man అని అన్నారు. ఇదే నిజమైన ధర్మము. అనగా మనస్సు, వాక్కు, క్రియ మూడింటి యొక్క ఏకత్వమే సరియైన ధర్మము.

మనస్సు, మాట, క్రియ అన్ని ఒకటిగా వుండాలి. మనస్సు నందు వేరు, మాట, క్రియ యందు వేరు అయిన విలువ యేమి? కనుకనే యీ మూడింటి యొక్క ఏకత్వము చేతనే మానవత్వమనే ధర్మాన్ని మనం అభివృద్ధి గావించిన వారమవుతాము. కేవలము మానవుడుగా వుంటుండి మానవత్వము కోల్పోయిన యింక మానవత్వమంటే మనము యేమి అర్థం చేసుకోవాలి. ఆకార మానవుని వలన లోకమునకు యే మాత్రం జరిగేటు వంటి వుపకారము లేదు. ఆచార విచార మానవుడుగా రూపొందాలి. కనుకనే మనము నేర్చిన విద్యలన్ని కేవలం శరీరమునకు, మనస్సునకు ఆత్మకు మూడింటికి సంబంధమైనటు వంటివిగా వుంటుండాలి. ఈనాడు విద్యలన్నియు కేవలం తలకు మాత్రమే చేరునటు వంటివి గాని, హృదయము వరకు ప్రయాణము చేయటం లేదు. దీనినే Education in Human Values అన్నారు. కాని నా వుద్దేశ్యములో EHV కాదు. Three HV. Head H, Heart H, Hand H. ఇది 3H అవుతుంది.

లోకములో విద్యను అభ్యసించినట్టి వాడు విద్యార్థి కావచ్చు. లేకపోతే విద్యావంతుడు కావచ్చు. కాని జ్ఞాని కాలేడు. జ్ఞానికి విద్యావంతునకు చాలా వ్యత్యాసం వుంటున్నది. శ్రీరామచంద్రుడు నాలుగు వేదములు, ఆరు శాస్త్రములు, ఇరవై నాలుగు వేదాంగములు పఠించాడు. ముప్పై నాలుగు విద్యలు మాత్రమే పఠించాడు రామచంద్రుడు. రావణుడు అరువది నాలుగు విద్యలను నేర్చుకున్నాడు. రామునికంటె గొప్ప విద్యావంతుడైనప్పటికిని రావణుడు వాల్మీకి రావణో నామ మూర్ఖోసౌ అని అన్నాడు. అనగా రావణుడు కేవలము మూర్ఖుడు అని అన్నాడు ఎన్ని విద్యలు నేర్చినప్పటికిని యింద్రియములకు దాసుడైనవాడు మూర్ఖుడే అని అంతరార్థం. బాహ్య సంబంధమైనటువంటి మనో యింద్రియములకు దాసుడైనవాడు మూర్ఖుడు రావణుడు. అట్టి యింద్రియములకు యే మాత్రం అవకాశం లేదు. ఇక్కడ రాములకు రావణునికి వుండినటువంటి వ్యత్యాసము మూడు గుణములు. సర్వలోక హితేరతః ఇది ఒకటి. లోకహితమును ప్రేమించేటు వంటిది ఒక్క గుణము. రెండవది సర్వజ్ఞాన సంపన్నః అనగా సమస్త జ్ఞాన సంపన్నముగా వుండటము. మూడవది సర్వే సముదిత గుణైః అన్నారు సమస్త సద్గుణములు కలిగినటువంటిది. లోకహితమును ఆశించినటువంటి వాడు శ్రీరామచంద్రుడు. లోకహితము యేమిటి? సత్యం వద ధర్మంచర. సత్యాన్ని పలకటము ధర్మాన్ని ఆచరించటము. దీని నిమిత్తమై నా ప్రాణమునైనా త్యాగం చేస్తాను. ఇదే లోక సంరక్షణకు సరియైనటువంటిది అన్నాడు శ్రీరామచంద్రుడు. తాను చెప్పటమే కాదు. తన తండ్రి యొక్క ఆజ్ఞను శిరసా వహించి తండ్రి ఆడిన మాటను సత్య స్వరూపములో నిరూపించగోరినవాడు శ్రీరామచంద్రుడు.

కనుకనే మొట్టమొదట సత్యాన్ని పరిపాలించాలి. ఇచ్చిన మాటను, చెప్పిన పలుకును సరియైనటువంటి రీతిలో రక్షించటానికి ప్రయత్నించాలి. చిన్న పదములతో కూడను అనేక మంది అనేక రీతులలో బోధిస్తూ వచ్చారు. సత్యాన్ని మనము అనేక రీతులుగా మాట్లాడుతున్నాము. కాని మాటలలో పలత్రాణము లేదు.

515068904

కనుక మొట్టమొదట విద్యార్థులు నేర్చుకోవలసింది మాటకు ప్రాణము సత్యము. మన మాటల లోపల సత్యము అనే ప్రాణము లేకపోతే కేవలం నోటి మాటలుగా వుంటాయి. ఈ యొక్క సత్యాన్ని మనము లోకహితంగా అనుభవించాలి. 'సర్వలోక హితే రతః' అనగా తనకు తాను క్షేమము కోరుకొనటము కాదు. లోకక్షేమాన్ని కూడా మనం ఆశించాలి. ఈ నాటి విద్యావంతులు తమక్షేమమును ఆనందమును ఆశిస్తూ వున్నారేగాని లోకక్షేమమును, లోకానందమును యే మాత్రము ఆశించటము లేదు. లోకహితాన్ని మనము కోరటానికి అవసరమేమిటి? మనము ఒంటరిగా పుట్టాము. తదుపరి తల్లి తండ్రి అక్కలు చెల్లెండ్రు అన్నదమ్ములు వీరందరితోను పరిచయం లభించింది. తదుపరి సమాజములో మనకు సంబంధము యేర్పడింది. తదుపరి పరివారములో సంబంధము యేర్పడింది. విద్యాభ్యాసం ప్రారంభము కాగానే అనేకమంది విద్యార్థులు విద్వాంసులతో పరిచయం యేర్పడింది. ఈ విధంగా అనేక మంది పరిచయం చేతనే మన మానవత్వాన్ని మనము నిలుపగలుగుతున్నాము. ఈ యితరులయొక్క పరిచయమే మనకు లభించకుండిన మనము ఒక పశుత్వముగా జీవించి వుండే వాళ్లము. కనుక మన మానవత్వానికి మూలకారణము సమాజము. పరిచయములో వుండినటువంటి బంధువులు, మిత్రులు వీరందరు కూడా మూలకారణమే. వీరందరికి కూడా మనము కృతజ్ఞత దానికి తగిన ప్రతిఫలాన్ని అందించాలి. ఆవిధమైనటువంటి కృతజ్ఞత అందించటమే సర్వలోక హితేరతః ఈ సమస్త లోకములకు హితము కోరటమే గ్రాటిట్యూడ్. ఈ యొక్క సత్యాన్ని మనము గుర్తించుకొన్న తరువాత సర్వజ్ఞానోప సంపన్నః జగత్ సంబంధమైనటువంటి జ్ఞానము మనము చక్కగా తెలుసుకోగలుగుతున్నాము. దీనినే awareness is life అన్నారు.

అన్నింటి యొక్క విషయాన్ని గుర్తించటానికి మనము ప్రయత్నం చేయాలి. కేవలం subjects గురించి మాత్రమే తెలుసుకోటం చేత యిది narrow-minded సంకుచితమైన జీవితంగా రూపొందుతుంది. ఆవిధంగా విశాలత్వమైన మానవత్వాన్ని పెంచుకొనుట చేత యీ జ్ఞానము యెంతైనా సహాయకారిగా వుంటుంది. ఇట్టి జ్ఞానాన్ని మనం పొందాలంటే మనము యేమిటి చెయ్యాలి? సర్వోసముదిత సద్గుణైః సమస్త సుగుణములు మనలో అభివృద్ధి కావాలి. కానీ యీనాటి విద్యార్థియందు సద్గుణములనేటువంటివి యేమాత్రము కన్పించటం లేదు. కనుక మనం విద్యార్థులనిపించుకోటవటంలో అధికారమెక్కడ వున్నది? ఈ నాటి అధ్యాపకులు కూడను కేవలము యే విధంగా జీవించాలి, యేవిధంగా సంపాదించవలెనని బోధిస్తున్నారేగాని జీవితము అంటే యేమిటి అనేది ఎవరూ బోధించటం లేదు. ఎట్లు జీవించాలనేది అధ్యాపకులు చెప్పనక్కరలేదు. ఈ జగత్తే మనకు బోధి

515068905

స్తున్నది. ఇంక అధ్యాపకులలో వుండే ప్రత్యేకత యేమిటి? జీవితం అంటే యేమిటో దానిని బోధించుటానికి ప్రయత్నించాలి.

మానవతా విలువలను నేర్వాలి. జీవితమంటే యేమిటో గుర్తించుటానికి ప్రయత్నించాలి. కనుకనే అధ్యాపకులు కూడను జీవితమంటే యేమిటి అనేది తాము అనుభవించి విద్యార్థులకు బోధించటానికి కృషి చెయ్యాలి. ఈనాటి విద్యార్థులు విద్యనిమిత్తమై విద్య నభ్యసించటం లేదు. విద్యవల్ల లాభ్యమయ్యే వున్నత పదవులకై విద్య నభ్యసిస్తున్నారు. అది కాదు నిజమైన విద్య. తన యొక్క ఆత్మతత్వాన్ని విశాలము గావించుకునేటువంటి విద్యను మనము అభ్యసించాలి. కనుక యీనాటి విద్యాలను మనము అభ్యసించుటచేత మనము కూడను యింద్రియములకు దాసులమై పోతున్నాము.

కనుకనే యీనాడు జగత్తులోపల నడవరానిటువంటి యొక్క కృత్యములంతా నడుస్తున్నాయి. విద్యావంతులైనప్పటికీ పశువులవలె ప్రవర్తిస్తున్నారు. విచక్షణా జ్ఞానరహితమైనటువంటి యీ యొక్క ప్రవర్తనకు మూలకారణము యేమిటి? విద్యలు లేక కాదు. ఇంద్రియనిగ్రహము లేక యీ విధమైన కృత్యములకు పాల్పడుతున్నారు. మన యింద్రియములను అదుపులో వుంచుకునే ప్రయత్నమునకు మనము పూనుకోవాలి. ఎట్టి పరిస్థితులయందును ఏవిధముగా చలించని మనస్సును భ్రమించని దృష్టిని మనము సాధించాలి. ఇది కేవలము ఒక ఆధ్యాత్మిక మార్గమునందే లభ్యమవుతుంది. ఆధ్యాత్మికము లేకుండా ఏవిధమైన ఆనందమును మనము పొందలేము. జగత్తంతయూ ఆధ్యాత్మికముతోనే నిండివుంటున్నది. ఈ యొక్క నియమములను, నిష్ఠను మనము వుల్లంఘించటము చేతనే యీ విధమైనటువంటి దురవస్థలకు మనము గురై పోతున్నాము.

వైజ్ఞానిక మార్గములందును యీ యొక్క ఆధ్యాత్మిక మార్గము గుర్తించటానికి ప్రయత్నించాలి. గ్రహములుంటున్నాయి. నక్షత్రములుంటున్నాయి. తామంతా తమ యొక్క పరిమితమైనటువంటి వేగంచేత, పరిమితమైనటువంటి పరిధులలో ప్రవర్తిస్తున్నాయి. తమ యొక్క స్థానమును వుల్లంఘించకుండా తమ యొక్క కర్తవ్యాన్ని చేస్తున్నాయి. నిజముగా యీ గ్రహములుగాని నక్షత్రములుగాని తమ వేగమునకు అతిగాని లేక తమ స్థానమును వీడి ప్రవర్తిస్తే లోకము చాలా భయంకరమైన స్థితికి వస్తుంది. వీటి యొక్క పరంధులంతా చక్కగా నిర్మించి ఈ పరిధుల ప్రకారము ఈ యొక్క నియమము ప్రకారము శాసించే వారెవరు? ఇదే దివ్యశక్తి. భూమికి ఆకర్షణ శక్తి వున్నదని మీరు వైజ్ఞానికులు చదువుతున్నారు. గాలిలో ఒక పదార్థమును వదిలితే అది క్రిందకు వచ్చి పడిపోతుంది. ఈ పడేటువంటి పదార్థమును భూమి కనుపిస్తుంది కాని యీ పదార్థాన్ని ఆకర్షించే ఆకర్షణ శక్తి మనకు కనబడటము లేదు. కనుపించని మాత్రమున ఆకర్షణా శక్తి లేదా? అదే విధముగనే మనకు కనుపించని

515068906

దివ్యశక్తి ఎంతగానో వుంటుంది. అంతమాత్రము చేత అది లేదని మనము వాదించరాదు. మరొక చిన్న ఉదాహరణము. ఈ ప్రకృతి యొక్క క్రియలన్నిటికిని సరైన సమత్వాన్ని ప్రబోధించి దానిని నియమించే దివ్యమైన శక్తి ఒకటి వున్నది. ఒక్కొక్క కుటుంబము లో అందరు ఆడబిడ్డలే పుడుతూ వుంటారు. ఒక్కొక్క కుటుంబములో అందరు కూడను మగబిడ్డలే పుడుతూ వుంటారు. దీనికి కారణం ఏమిటి? ఇది ఒక్క దైవశక్తిలో నియమింపబడినది. సృష్టి అంతయు కూడను సమత్వముపైన ఆధారపడి వుంటున్నది. ఈ సమత్వమే వుల్లంఘించిన ప్రపంచములో చాలా అధర్మము ప్రబలమై పోతుంది.

ఒక చిన్న ఉదాహరణము. ప్రపంచయుద్ధములో యూరప్ లో అనేకమంది పురుషులు మరణించారు. ఆ తర్వాత యూరప్ లోపల అందరికి మగబిడ్డలే పుట్టారు. కారణమేమిటి? ఈ మగబిడ్డలే పుట్టకుండిన ఈ ధర్మమనేది చాలావరకు నశించిపోతుంది. వర్ణసంక్రమము ఏర్పడుతుంది. కనుక భగవంతుడు యీ విధమైన సమత్వాన్ని బోధించుకుంటూ వస్తాడు. ఈ సమత్వమునకు కొన్ని భిన్నములు కలిగినప్పుడు జగత్తే అశాంతి పొందుతుంది. ఇవన్నియూ కూడ దైవసంకల్పము పైననే ఆధారపడి వుంటుంది. అట్టి ఆధారమైన దైవత్వమును యీనాడు మనము విస్మరించి లౌకికమైన లోకాన్ని, విశ్వాన్ని విశ్వసించి మన మానవత్వాన్ని నిర్మూలము గావించుకుంటున్నాము. మరొక ఉదాహరణము. మనము తిన్నటువంటి అన్నమంతయు రక్తంగా మారుతుంది. ఈ ఆహారాన్ని రక్తంగా మార్చేది ఎవరు? ఈ నాటి వైజ్ఞానికులంతా అది Law of Nature అంటారు. ఆ natureకు Law ఇచ్చినటువంటి వాడెవడు. దానికి no reply. ఇదే దివ్యత్వము యొక్క నిజతత్వము.

కన్నులకు చూపునిచ్చువారు ఎవరు? రసో వైసః సర్వాంగములందును రసస్వరూపుడై యీ దేహమంతా నడిపిస్తున్నాడు. ఈ సత్యాన్ని గుర్తించుకొనలేక మానవుడు గొప్ప విద్యావంతుడను కాని నేను చేశాను నేను చూశాను నేను చెప్పాను అని తన యొక్క అహంకారాన్ని కర్తృత్వాన్ని అభివృద్ధి పరచుకుంటున్నాడు. మనము సామాన్యమైనటువంటి విషయము లోపల మన జీవితమును కేవలము అంకితం చేస్తున్నాము. దానికంటె వున్నతమైన మరో స్థాయిని కూడా చేరటము అత్యవసరము. చదువు యొక్క ముఖ్యోద్దేశ్యము అదియే. మనము అన్నివిధముల జగత్తులో జరిగేటటువంటివి పృచ్ఛరించినప్పుడు మన విద్యకు కలిగే విలువ ఏమయుంటుంది. అన్నింటికి ఆధారము యేమిటో, అన్నింటికి గమ్యము యేమిటో అన్నింటికిని ఒకవిధమైన ప్రారంభము యేమిటో మనం గుర్తించటానికి ప్రయత్నించాలి. అదే నిజమైనటువంటి దైవత్వము. ఆ దైవ విశ్వాసం లేకుండా మనము దేనినికూడను సాధించలేము.

ఈ విశ్వాసమునకు యేవో కొన్ని కారణములు అని భావిస్తాము. ఇది

చాలా పొరపాటు. మన faith అనే దానికి no reason. ఇది beyond reason. దీనిని చక్కగా మీరు గుర్తించాలి. నీవు తల్లిని ప్రేమిస్తున్నావు. దీనికి ఏమి reason అని అడిగితే యేమి చెబుతావు నీవు. దీనికి ఒకే ఒక సమాధానం. She is my mother ఆమె నా తల్లి దాని వలన ఆమెను ప్రేమిస్తున్నాను. అదే విధముగనే యీ భగవంతునిపై నమ్మకమునకు కారణం ఏమిటి? He is my God అదే reason. ఆయందు నమ్మకము చేతనే మనము దైవత్వాన్ని గుర్తించటానికి సాధ్యము వుతుంది. ఆ నమ్మకము ఎంతో మనలను బలపరుస్తూ వుంటుంది. కనుకనే.

where there is confidence there is Love
where there is Love there is Peace
where there is Peace there is truth
where there is truth there is Bliss
where there is Bliss there is GOD.

ఇటువంటి confidence తోనే మనము ఆనందాన్ని పొందటానికి తగినంత కృషి చేయాలి. ఈ confidence లేకపోతే నను ఆనందము లేదు. కాని యీనాటి పిల్లలయందు కేవలము వున్నటువంటి confidence ను భిన్నాభిన్నము చేసే దూతలు కూడా వున్నారు.

విద్యార్థుల హృదయము పవిత్రమైనటువంటిదే. పరిశుద్ధమైనటువంటిదే. నిర్మలమైనటువంటిదే. నిస్వార్థమైనటువంటిదే. కాని కొంతమంది స్వార్థపరులు దీనిని అనేక విధములుగా చెదరింప చేస్తున్నారు. అందరు కాదు. కొందరు మాత్రమే వుంటున్నారు అధ్యాపకులు విద్యార్థులకు బోధించేటప్పుడు విద్యార్థులకు వచ్చే నమ్మకము తన ప్రవర్తనలో నిరూపించాలి. చెప్పేది ఒకటి చేసేది ఒకటి అధ్యాపకులు చేస్తే యీ example విల్లా వస్తుంది. కనుక విద్యార్థులు యీ క్రమశిక్షణాలు వుండాలని బోధించేనప్పుడు మొట్టమొదట వారు ఆ క్రమశిక్షణ పాటించాలి.

అధ్యాపకులు చక్కగా వుంటే విద్యార్థులలో యే దోషము యే మాత్రం ప్రవేశించటానికి వీలు లేదు. ఈ నాడు విద్యావిధానము ఎట్లా వుందంటే పెరుగుతూ పెరుగుతూ గుణములు తరుగుతూ తరుగుతూ వస్తున్నాయి. ప్రైమరీ స్కూలులో వున్నప్పుడు విద్యార్థులు ఎంత పవిత్రంగా ఎంత నీటుగా ఎంత నిస్వార్థంగా ఎంత డిసిప్లిన్ గా వుంటున్నారు. అక్కడనుంచి క్రమక్రమేణా Higher secondary school కు వచ్చేటప్పటికి కొంచెం పవిత్రతలో భిన్నం యేర్పడుతుంది. అక్కడ నుంచి కాలేజికి వచ్చేటప్పటికి పూర్తి తారుమారు అవుతుంది. Balance పడిపోతుంది. కారణమేమిటి? పెద్దలు అవుతూ అవుతూ యీ balance ను కోల్పోతున్నారు. చంచలత్వము అధికమైపోతున్నది. ఇంద్రియ నిగ్రహం సన్నగిల్లి పోతోంది. దీని వలననే చిన్నపిల్లలు చెడిపోతున్నారు.

515068908

అధ్యాపకులు తండ్రులుగా తయారౌతూ వుంటారు. తండ్రులు కావటం గొప్పతనము కాదు. ఆదర్శవంతమైన తండ్రి కావాలి. అదే ముఖ్యమైనటువంటిది. తమ బిడ్డలనే తగిన రీతిలో వుంచుకోలేని అధ్యాపకులు యింక విద్యార్థులను యేవిధంగా సరిదిద్దగలరు? అధ్యాపకులే తమ బిడ్డల ప్రవర్తన సరిగా లేకుండా చేసుకుంటున్నారు.

పిల్లలు ఏమి చేసినను వాళ్లను మెచ్చుకొని మెచ్చుకొని వాళ్ల పాలిట తండ్రులు ధృతరాష్ట్రులుగా తయారగుచున్నారు. మంచిని మెచ్చుకోవచ్చును. కాని చెడ్డను ఖండించాలి. ఆవిధంగాను అన్నింటికి పుత్రవ్యామోహములో పెంచుకోటం చేత పుత్రులు కొంచెం పెడమార్గం పట్టటానికి అవకాశం వుంటుంది. కనుక తండ్రులు ధృతరాష్ట్రుని వంటి తండ్రులు కాకూడదు. అంతేకాదు. మంచి భక్తి ప్రపత్తులలో, వినయ విధేయతలతో ప్రవర్తించేటువంటి విద్యార్థులను కేవలము 'ఏమిటిరా! యీ చిన్న వయసులో యీ భక్తి ఎందుకు? ఆపై retirement భగవంతుని చింత చేయవచ్చును' అని బోధించే తండ్రులు కూడా వుంటున్నారు. వారి భక్తి ప్రపత్తులంతా భిన్నము చేసేటువంటి హిరణ్యకశిపుని వంటి తండ్రులు కాకూడదు.

ఇతరులకు ఆదర్శములనందించే విద్యార్థులు కావాలి. తల్లితండ్రుల ఆజ్ఞను శిరసా వహించాలిగాని ఏదైనా దోషమైనప్పుడు వినయవిధేయతలతో వారికి చక్కగా నచ్చచెప్పాలి. అప్పుడు వారు కూడను సంతసిస్తారు. అందరు తల్లితండ్రులు ఆవిధంగా లేరు. చాలామంది మంచి వారుంటున్నారు. ఏదో ఒకరిద్దరు పిల్లలు యీ మాదిరిగా మారటంచేత వారిని చూచి మిగతా పిల్లలు మారుతుంటారు.

చదువంటే ఏమిటి? కేవలము గ్రంథపరిచయము మాత్రమే చదువు కాదు. శబ్దములకు అనేక అర్థములు బోధించేది చదువు కాదు. హృదయ తలుపులను తెరిపించేటువంటిది చదువు. హృదయ విశాలతను కలిగించేది చదువు. ఇంద్రియ నిగ్రహములను కలిగించేది చదువు. లోకహితాన్ని కోరేటువంటిది చదువు. సమస్త సద్గుణములను పోషించేటువంటిది చదువు. అలాంటి గుణములు లేని చదువు ఎందుకోసము? ఈ గుణములు, యింద్రియ నిగ్రహము కోల్పోటానికి కారణము ఏమిటి? Too much talk. ఈ అధిక భాష చేతనే తనయొక్క memory power ను కోల్పోయున్నాడు. నిత్యానిత్య పరిశీలనా శక్తి కోల్పోతున్నాడు. పెద్దల దగ్గర యేవిధంగా నడుచుకోవాలనే విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతున్నాడు. దీని గురించి లోకములో అనేక స్థానములలో పరిశోధనలు జరిగాయి.

కొలంబియాలో ఒక ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి పరచాడు. ఒక 25 సంవత్సరములు విద్యార్థులలో పరిశోధన చేస్తూ వచ్చాడు. Walter Mitchell అని అతని పేరు. ఇతను పిల్లలందరిని పరిశోధన సలిపాడు. ఒక్కొక్క చెట్టుక్రింద

పది పది మంది పిల్లలను కూర్చో బెట్టేవాడు. వీరు అధికంగా మాట్లాడకుండా వుంటారో వాళ్లకు prize యిస్తానని ఒక competition పెట్టాడు. దీనిలో పలుచాలా పరిశోధనలు చేశాడు. ఎక్కువ మాట్లాడే పిల్లలను పరిశోధన చేశాడు. మాట్లాడకుండా తక్కువ మాట్లాడే పిల్లలను పరిశోధన చేశాడు. కట్టకడపటికి వాళ్లను పెంచుతూ పెంచుతూ వచ్చేటప్పటికి తక్కువ మాట్లాడే పిల్లల లోపల మేధాశక్తి అధికమై పోయింది. వాక్శుద్ధి పవిత్రమైంది. హృదయ విశాలత కలిగింది. విచారణా శక్తి అధికమై పోయింది. అదే discrimination power. ఎక్కువ మాట్లాడే పిల్లలను పరిశోధన చేశాడు. వీరి జ్ఞాపకశక్తి క్షీణించిపోయింది. narrow minds దిగినారు. నిత్యానిత్య విచక్షణా శక్తి అనగా discrimination power ఏమిలేదు. ఋషులందరు మౌనమును వహించేవారు. మౌనమునందు ఎంత పవిత్రమైన శక్తివున్నది అని దానిని గుర్తించారు. కనుక ప్రాచీన ఋషులు అనుభవించిన ప్రతి మార్గము కూడను ఒక వున్నతమైన స్థానానికి తీసుకొని పోవటమే.

విద్యార్థులు ఎక్కడకు పోయినప్పటికిని ఒక disciplineగా వుండాలి. ఇది నిజమైనటువంటి discipline. అది నిజమైనటువంటి ప్రేమ. అంతేగాని ఎదురుగా వున్నప్పుడు ప్రేమ వున్నట్లు ప్రకటించటము, అవతలంతా చక్కగా నడుచుకున్నట్లుగా నటించటం వెనుక పోగానే దానికి పూర్తి విరుద్ధముగా నడుచుకోటము. యిలాంటిది సరైనటువంటిది కాదు. సమత్వాన్ని పెంచుకోండి. యెక్కడికి వెళ్లినప్పటికి ఒకే స్థితిలో వుంటుండండి. ఈ మార్పులు రాకుండా చూచుకోండి.

మీరు చక్కగా చదవండి. చదువు లోపల మంచి ఉన్నత స్థితిని అందుకోండి. ఆ చదివినదానిని సద్వినియోగము చేయటానికి ప్రయత్నము చేయండి. జ్ఞాని, విద్వాంసునికి వుండే వ్యత్యాసము చూసుకోండి. చదివిన దాన్ని మనం అనుభవంలో పెట్టినప్పుడు అనుభవించే ఆనందము మనకు లభిస్తుంది. ఇదే చదివినటువంటివానికి ఆచరణలో పెట్టినటువంటి వానికి వ్యత్యాసము. ఆచరణలో పెట్టినటువంటివాడు జ్ఞాని. కేవలము గ్రంథపఠనము నేర్చుకున్నటువంటివాడు విద్వాంసుడు.

విద్యార్థులారా, లోకములో యెన్నియో institutes వున్నాయి. universities వున్నాయి. కాని అవన్నింటిని తప్పించుకొని ఇక్కడకు రావటానికి కారణమేమిటో మీరు గుర్తించటానికి ప్రయత్నం చేయాలి. ఇక్కడ చదువుతో పాటు సంస్కారము కూడా వుంటుంది. ఒక తట్టు స్టడీ ఒక తట్టు సంస్కారము. ఈ రెండింటిని యేకం చేసినప్పుడు సద్వినియోగమై పోతుంది. సంస్కారమనగా చెప్పాను. మనలో వుండినటువంటి దురభ్యాసములు, దుర్గుణములు, దురాలోచనలు దూరము చేసుకోటము. సదభ్యాసములు, సదాలోచనలు, సద్గుణములు అభివృద్ధి

515068910

పరచుకోటం. మనము మంచివారు కావాలనాని గొప్పవారు కానక్కరలేదు. ప్రేమను పెంచుకోవాలి. నీవు ప్రేమికుడు కాకూడదు. నీవే ప్రేమ కావాలి. నీవే ప్రేమైతే ఎంతమందికైనా యిచ్చుకోవచ్చును. నీవు కేవలం ప్రేమికుడివైతే ఒకరినో యిద్దరినో ప్రేమిస్తావు.

దైవత్వాన్ని విశ్వాసముతో అభివృద్ధిపరచుకోవాలి. ఈనాడు లోకంలో దైవ విశ్వాసము కోల్పోవటం చేతనే జగత్తంతా యిన్ని విధములైన దుఃఖములకు, అశాంతికి గురైపోతున్నది. అసలు మానవుని అశాంతికి మూలాధారమేమిటి? దీనికి రెండే రెండు కారణములు. ఉన్న దాన్ని నిర్లక్ష్యం చేయటం లేని దానికోసం ఆరాటపడటం. అదే అశాంతికి మూలకారణం. ఉన్నదానితో తృప్తిపడు. లేని దానికోసం యోచించ వద్దు. అప్పుడే peaceful గా నీవు వుంటావు.

విద్యతో బాటు వినయమును పోషించుకోవాలి. వినయముతో పాటు విచక్షణను పెంచుకోవాలి. ఈ విచక్షణతో బాటు విజ్ఞానము కూడా పెరగాలి. ఈ విజ్ఞానము వివేకముతో కూడి వుండాలి. ఈనాడు విజ్ఞానము వుంటుండాది. వివేకము లేదు. వివేకముతో కూడిన విజ్ఞానము వుంటుండాలి. ఆ వివేకముతోనే ఆధ్యాత్మికము మనకు ఆరంభమవుతుంది.